


# ఒక్కసారి

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**పాత నిబంధన కాలంలో:**

1. **సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే ప్రధాన యాజకుడొక్కడే రక్తము చేత పట్టుకొని రెండవ గుడారములోనికి ప్రవేశించును:**

   **Hebrews(హెబ్రీయులకు) 9:7**

   **సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే ప్రధాన యాజకుడొక్కడే రక్తము చేత పట్టుకొని రెండవ గుడారములోనికి ప్రవేశించును**. ఆ రక్తము తన కొరకును ప్రజల అజ్ఞానకృతముల కొరకును అతడర్పించును.

**క్రొత్తనిబంధన కాలంలో:**

2. **పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను:**

   **Hebrews(హెబ్రీయులకు) 9:26**

   అట్లయిన యెడల జగత్తు పునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమ పడవలసివచ్చును. **అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాప నివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను**.

3. **పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి యున్నాడు:**

   **Hebrews(హెబ్రీయులకు) 9:28**

   **ఆలాగుననే క్రీస్తుకూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి**, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును.

4. **తన్నుతాను అర్పించు కొన్నప్పుడు ఒక్కసారే యీ పని చేసి ముగించెను:**

   **Hebrews(హెబ్రీయులకు) 7:27,28**

   ధర్మశాస్త్రము బలహీనత గల మనుష్యులను యాజకులనుగా నియమించును. గాని ధర్మశాస్త్రమునకు **తరువాత వచ్చిన ప్రమాణపూర్వకమైన వాక్యము నిరంతరమును సంపూర్ణ సిద్ధిపొందిన కుమారుని నియమించెను గనుక**, ఈయన ఆ ప్రధానయాజకుల వలె మొదట తన




సొంత పాపముల కొరకు తరువాత ప్రజల పాపముల కొరకును దినదినము బలులను అర్పింపవలసిన అవసరము గలవాడు కాడు; **తన్నుతాను అర్పించు కొన్నప్పుడు ఒక్కసారే యీ పనిచేసి ముగించెను.**

5. **మనము కూడా ఒక్కసారే శుద్ధీకరించబడాలి:**

**Hebrews(హెబ్రీయులకు) 10:2**

**ఆలాగు చేయగలిగిన యెడల సేవించు వారొక్కసారే శుద్ధపరచబడిన** తరువాత వారి మనస్సాక్షికి పాప జ్ఞప్తి ఇకను ఉండదు. గనుక వాటిని అర్పించుట మానుదురు గదా.

6. **మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను:**

**Hebrews(హెబ్రీయులకు) 9:27**

**మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను**; ఆ తరువాత తీర్పు జరుగును.

7. **ఆయన రెండో రాకడ కూడా ఒక్కసారే:**

**Hebrews(హెబ్రీయులకు) 12:26**

అప్పుడాయన శబ్దము భూమిని చలింపచేసెను. గాని **యిప్పుడు నేనింకొకసారి భూమిని మాత్రమేకాక ఆకాశమును కూడ కంపింపచేతును**. అని మాట యిచ్చియున్నాడు.

**ప్రభువు మొదటి రాకడ అయిపోయింది. రెండవ రాకడ అతి సమీపముగా ఉంది. Ignorance of law is a crime (చట్టం తెలియకపోవడం నేరం) అలాగే క్రైస్తవులకు వాక్యం తెలియకపోవడం కూడా దేవుని దృష్టిలో నేరమే. సువార్త ప్రకటించక పోవడము నేరమే.**

**ప్రత్యేకించి రెండవ రాకడ గురించి తెలుసుకొని నీవు సిద్ధపడి నీతో కూడా ఉన్న వారినందరిని అప్రమత్తం చేయడం నీ బాధ్యత. రెండవ రాకడ ఒక్కసారే. మరల మరలా అవకాశం రాదు. అది ప్రళయమో, యుగాంతమో ఏ పేరు పెట్టుకున్న పరవాలేదు. కాని సిద్ధపడు రెండవ రాకడ కోసం సిద్ధపడే మంచి రోజులే లెంట్. మంచి చోటే మందిరం. అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికీ దయచేయును గాక! ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!**